క్లుప్తంగా

కొత్తగూడెం వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న చెరుపల్లి కవిత

గరిడేపల్లి : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ ఈసారపు సైదులుగౌడ్ సతీమణి చెరుపల్లి కవితకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. చరిత్ర, సంస్కృతి పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణంలో రిటైర్డు ఆచార్యులు పెద్దారపు చెన్నారెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ సాయుధ పోరాటంలో 'ఆరుట్ల దంపతుల పాత్ర– ఒక పరిశీలన' అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకు గానూ విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రకటించింది. కవిత ప్రస్తుతం జడ్చర్లలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తాను డాక్టరేట్ సాధించడం వెనుక తన భర్తతో పాటు కు టుంబసభ్యుల ప్రోత్సాహం చాలా ఉందని పేర్కొంది. కవి తకు డాక్టరేట్ రావడం పట్ల స్థానిక సర్పంచ్ నకిరికంటి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో ఉన్న స్వయంభు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గత నెల 5న స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులు సమర్పించిన ముడుపులను (హుండీ ఆదాయాన్ని) గురువారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు లెక్కించారు. హుండీ ఆదాయం రూ.52,293లు వచ్చినట్లు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల వీరమ్మ, ఆలయ ఈఓ వెంకటచలపతి, ఆలయ కమిటీ చైర్మన్ బొంతు పుష్పావతి, డైరెక్టర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీలో విచారణ

కోదాడరూరల్ : మండల పరిధిలోని చిమిర్యాల రెవెన్యూ పరిధిలో గల మిడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీ నుంచి దుమ్ముధూళి వెలువడడంతో పాటు చుట్టుపక్కల నీరు కలుషితం అవుతుందని గ్రామానికి చెందిన పూర్ణ లోకాయుక్తాలో ఫిర్యాదు చేశాడు. లోకాయుక్త ఆదేశాల మేరకు నల్లగొండ కాలుష్య నియంత్రణ మండలి ఏఈ శంకర్ బాబు గురువారం విచారణ చేపట్టారు. నివేదిక తయారు చేసి కోర్టుకు సమర్పిస్తానని తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా నాగమణి

నడిగూడెం : బీసీ సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలిగా మండలంలోని రత్నవరంనకు చెందిన మండవ నాగమణి నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు గురువారం నడిగూడెంలో ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ నియోజకవర్గంగా ఉన్న బీసీ మహిళలను ఐక్యం చేసి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత



ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఇంటిని కూల్చివేస్తున్న అధికారులు

కోదాడరూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఇంటిని టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం కూల్చివేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 211బై 1లో గల భూమిలో మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టగా అధికారులు యాజమానికి నోటీసులు పంపించారు. అయినా ఇంటి యజమాని స్పందించకపోవడంతో టాస్క్‌ఫోర్స్ టీంతో పాటు మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, ఫైర్ అధికారులతో ఇంటిని కూల్చివేసినట్లు కమిషనర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా కట్టడాలు చేపడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

హుజూర్‌నగర్ : వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రామలింగారెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో సీఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని, తప్పుగా ఉన్న, చలానాలు పెండింగ్‌లో ఉన్న 27 బైక్స్, 3 ఆటోలు, 1 కారును సీజ్ చేశారు. 386 పాత చలానాలు వసూలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఇతర ధ్రువపత్రాలు కలిగి ఉండాలని చెప్పారు. ఎస్‌ఐలు వెంకటరెడ్డి, సైదులు, క్రిష్టారెడ్డి, కొండల్‌రెడ్డి, నవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు వినతి

హుజూర్‌నగర్ : రైస్ మిల్ డ్రైవర్స్ జీతాలు, ఇతర డిమాండ్స్‌పై రైస్ మిల్ అసోసియేషన్ వారితో జరిగిన చర్చలు విఫలం కావడంతో కార్మికులు మెరుపు సమ్మెపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు గురువారం కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌కేవీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



హుజూర్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



గరిడేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

గరిడేపల్లి : తెలంగాణాలోని బీజేపీ నేతలకు సిగ్గు ఉంటే తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ గురువారం మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గరిడేపల్లిలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో ర్యాలీ నిర్వహించి కట్టెల పొయ్యిపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగుల మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక సన్యాసని, అందుకే ఆయనకు కుటుంబంలో ఖర్చు విలువ తెలియదని ధ్వజమెత్తారు. తెలంగాణాలోని బీజేపీ నేతలకు గ్యాస్ ధరలను తగ్గించే దమ్ముందా అని ప్రశ్నించారు. మోదీ పేరు ఎత్తితేనే మహిళా లోకం భగ్గుమంటుందని, బీజేపీ వారు ఒక్కరిద్దరు ఎంపీలను చూసుకొని నోటికి ఏది వస్తే అదే మాట్లాడుతున్నారు. జోడో యాత్ర చేస్తున్న రేవంత్‌రెడ్డిని సొంత పార్టీ వారే నమ్మడం లేదని ఇక ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వక్కవంతుల పార్థసారధి, వినోద, నాగేశ్వర్‌రావు, పి. సైదులు, ఇషాక్, పోతురాజు చంద్రయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానివి ప్రజా వ్యతిరేక విధానాలు

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్‌ చేశారు. గ్యాస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా సెంటర్‌లో మహిళలు ఖాళీ సిలెండర్లతో రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై కట్టెల పొయ్యితో వంట చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, ముడెం గోపిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు డి.పద్మరాంరెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కె.శ్రీను, జె.శంభయ్య, వి.నాగేశ్వరరావు, మంగమ్మ, రామ్‌గోపి, సౌజన్య, ఫణికుమారి, త్రివేణి, గంగరాజు, నాయకులు పిచ్చయ్య, ప్రదీప్ మహిళలు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

చింతలపాలెంలో..

గ్యాస్ ధరలను తగ్గించాలని చింతలపాలెంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డుపై కట్టెల పొయ్యితో వంట చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ పి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ చింతరెడ్డి సైదిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, నాయకులు ఎం. సత్యనారాయణరెడ్డి, మతిన్, పి.సుబ్బారావు, మైబెల్లి, గులాం హుస్సేన్, నర్సింహరెడ్డి, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో బీఆర్‌ఎస్ రాస్తారోకో

మఠంపల్లి : పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్‌ చేస్తూ మఠంపల్లిలోని ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జెడ్పీటీసీ జగన్‌నాయక్, నవీన్ నాయక్, బీవీ రామారావు, లక్ష్మీనరసింహరాజు, జాల కిరణ్, రామారావునాయక్, హఫీజ్‌ఖాన్, రవీందర్, అయ్యప్ప, బాలు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు : కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి సామాన్యుడి మెడకు ఉరితాడు బిగిస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ ధరల పెంపునకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు.



మేళ్లచెరువులో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మేళ్లచెరువు : గ్యాస్ సిలిండర్ ధరల పెంపుపై వ్యతిరేకంగా గురువారం మండలకేంద్రంలోని మెయిన్ రోడ్డులో బీఆర్‌ఎస్ నాయకులు నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో భిసవయ్య, బాల వెంకటరెడ్డి, ఇమ్రాన్, జనిగ సైదులు, రుక్కయ్య యాదవ్, గురుస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధర రూ. 50 పెంచడంపై నిరసన వ్యక్తం చేస్తూ గురువారం నేరేడుచర్ల మండల, పట్టణ బీఆర్‌ఎస్ కమిటీల ఆధ్వర్యంలో జడ్చర్ల– కోదాడ రహదారిపై ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చల్లా శ్రీలతారెడ్డిలు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్యాస్ ధరలను పెంచుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం మోపుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, కౌన్సిలర్లు సాయి, నాగవేణి, నాయకులు నాగండ్ల శ్రీధర్, వల్లంశట్ల రమేష్‌బాబు, నారాయణ, నాగరాజు, హిందూజ, యశోధ, రాములు, లూకాస్, రాజేస్, శ్రీకాంత్, సైదా, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, భరత్, అప్సర్, నరేష్, రమాదేవి, మాధవి, వెంకట్ తదితరులున్నారు.



పాలకవీడులో..



మఠంపల్లిలో వంటావార్పు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నేడు కోదాడలో బీఆర్‌ఎస్ ధర్నా

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ కోదాడలో శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. గురువారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద మహిళకు ఇబ్బంది కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత, అజయ్‌కుమార్, చందు నాగేశ్వరరావు, కల్లూరి పద్మజ, బజ్జూరి వెంకటరెడ్డి, మేదర లలిత, చుండూరు వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

నడిగూడెం : సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల పితామహుడని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చాకిరాల, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, తెల్ల బల్లి, రత్నవరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా తెల్లబల్లిలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్, సర్పంచ్‌లు యాతాకుల వీరస్వామి, అనసూర్యమ్మ, మానస, పద్మ, నాయకులు సురేష్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ధర్నాను జయప్రదం చేయాలి

మునగాల : వంటగ్యాస్ ధరలను తగ్గించాలని కోదాడ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో నిర్వహించే ధర్నా (వంటవార్పు) కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మునగాల : మండలంలోని రేపాల గ్రామ శివారులో గుట్టపై తెలంగాణలో రెండవ యాదగిరిగుట్టగా పేరొందిన శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు పదిరోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వామివారిని నడిగూడెం మండలం సిరిపురం గ్రామం నుంచి కోలాట ప్రదర్శనతో ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి రంగా, ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణాచార్యులు, సర్పంచ్ పల్లి రమణ, ఎంపీటీసీ సొంపంగు మోహన్, మాజీ ఎంపీటీసీ బత్తుల శ్రీనివాస్, పల్లి ఆదిరెడ్డి, గ్రామపెద్దలు మొగిలిచర్ల వెంకటేశ్, మొగిలిచర్ల సత్యం, బెజవాడ సీతారాములు, పుల్లారెడ్డి, రాఘవేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వామివారిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చైర్మన్‌పై నిందలు మోపితే ఊరుకోం



మాట్లాడుతున్న మత్స్య సహకార సంఘం సభ్యులు

అనంతగిరి : మత్స్య సంఘం అభివృద్ధికి పాటుపడిన చైర్మన్ కంటు నాగార్జునపై నిందలు మోపితే ఊరుకోమని వాయిలసింగారం మత్స్య సహకార సంఘం సభ్యులు అన్నారు. గురువారం వాయిలసింగారంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మత్స్య సొసైటీ చైర్మన్ కంటు నాగార్జునపై అసత్యప్రచారాలు చేయడాన్ని ఖండించారు. వాయిలసింగారం మత్స్య సంఘంలోని రూ.16 లక్షలను సంఘం అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేశాడన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో 131 మంది మత్స్యకారులకు నూతన సభ్యత్వాలు అందించి మరో 40 మందికి సభ్యత్వాలు అందించేందుకు కృషి చేస్తున్నాడని తెలిపారు. గతంలో చైర్మన్‌గా వ్యవహరించిన ఓ సభ్యుడు మత్స్య సహకార సంఘంలో సభ్యత్వాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరి దగ్గర రూ.11వేల చొప్పున 150 మంది మత్స్యకారుల వద్ద డబ్బులు వసూలు చేశాడని, ఆ డబ్బు గురించి ప్రస్తావించిన ప్రతిసారి బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కంటు పెద్ద నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, పద్మ, నర్సమ్మ, రాములమ్మ, గుళ్లపల్లి నర్సయ్య, చిన్న వీరయ్య, దాసరి పుల్లయ్య, గోపి, శీలం పాపయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా 'ఓజో' సేవలు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా ఓజో ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న అన్నారు. చింతలపాలెం మండలం దొండపాడులోని 10 నిరుపేద కుటుంబాలకు రఘు అన్న చేయూత ద్వారా 250 కేజీల బియ్యం రూ.40 వేల విలువ గల సరుకులను గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. ఇటీవల జరిగిన మేళ్లచెరువు జాతరలో 1.76 లక్షల మంది భక్తులకు ఐదు రోజుల పాటు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. రఘు అన్నకు ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గంలోని ప్రజలకు మరింత సేవ చేస్తాడని చెప్పారు. కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు బాల్‌రెడ్డి, గోపి, పృథ్వి, పోటు వీరబాబు, గురుస్వామి, నేర్నంటి శ్రీను, నందిగామ వినోద్, సునీల్, బొమ్మకంటి సైదులు, ఇస్మాయిల్, సలీం తదితరులు పాల్గొన్నారు.



దొండపాడులో బియ్యం, సరుకులు అందిస్తున్న ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకన్న

యువతులపై వేధింపులను అరికట్టాలి

కోదాడఅర్బన్ : యువతులపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోదాడ ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మహిళా మండలిలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కళాశాలల్లో సీనియర్లు జూనియర్లపై చేస్తున్న ర్యాగింగ్‌లను కాలేజీ యాజమాన్యాలు బాధ్యతగా తీసుకుని అరికట్టాలన్నారు. మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారికి కఠిన శిక్ష వేయాలని కోరారు. ఈ నెల 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఒంటిపులి రమ, కోశాధికారి ఇమ్మడి శ్రీకల్పన, కార్యదర్శి పాలూరి ఈశ్వరి, బండ్ల దీప, హైమవతి, శైలజ, తిరపతమ్మ, కనకమ్మ, అనురాధ, కల్పన, ఉమ, శ్రీదేవి, రమ, భవాని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూనె సులోచన

సంక్షిప్త సమాచారం

కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి

మునగాల : తెలంగాణలో కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు పుల్లూరి సింహాద్రి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలు ర్యాంకుల వేటలో విద్యార్థులను శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేస్తూ ఇబ్బందులకు గురిచేస్తూ వారి ఆత్మహత్యలకు కారకులవుతున్నారన్నారు. హైదరాబాద్‌లో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారికి అన్నప్రాసన

చిలుకూరు : చిలుకూరులోని అంగన్‌వాడీ కేంద్రం–5లో గురువారం బోరెడ్డి అశోక్‌రెడ్డి కుమార్తె పావనా అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొడారు బాబు చిన్నారికి అన్నప్రాసన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలను పంపించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శోభన్‌బాబు, సూపర్ వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్ కస్తూరి జయలక్ష్మి, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత అన్నదానానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో ప్రతి గురువారం శాశ్వత అన్నాదానం నిర్వహణకు సిరిపురంనకు చెందిన శెట్టి వెంకయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు భాస్కరరావు, శ్రీనివాసరావు గురువారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.11,116 లు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారుడు పుసుపులేటి భిక్షం పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించి విజయం సాధించాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు ఒత్తిడిని జయించి విజయం సాధించాలని మానసిక వికాస నిపుణుడు చారుగుండ్ల రాజశేఖర్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని గురుకుల మైనారిటీ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు భయాన్ని పక్కన బెట్టి పరీక్షలు రాయాలన్నారు. వైఫల్యగాధలు, మానసిక ప్రశాంతత, సమయపాలన, పుస్తకపఠనం, ఆత్మ విశ్వాసం, పరిపూర్ణతా సాధనా మార్గాలు, యోగ తదితర అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్ రెహానా బేగం, మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. గురువారం హుజూర్‌నగర్‌లోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు పీఆర్‌సీని వెంటనే ఇవ్వాలని, ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా, డివిజన్ చైర్మన్‌లు కె.వెంకన్న, మధుసూదన్‌రావు, డీఈ వెంకటకిష్టయ్య, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

మేళ్లచెరువు : కేంద్రం గ్యాస్ ధరను రూ. 50 పెంచడంపై మండల కేంద్రంలో సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సామాన్యులపై భారం మోపీ నడ్డి విరుస్తుందన్నారు. కేంద్రం కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తూ సామాన్య, మధ్య తరగతి పేదల నుంచి పన్నులు వసూలు చేస్తుందన్నారు. వెంటనే గ్యాస్ ధర తగ్గించాలని లేని పక్షంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సలీం, మధార్, లచ్చయ్య, సైదులు, సాంబయ్య, శ్రీను, సామేలు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : పెంచిన వంటగ్యాస్ ధర రూ. 50ను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను విడతల వారిగా పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సమ్మ, నర్సింహాచారి, గోపరాజు, మహిళలు శశికళ, శేషమ్మ, నర్సమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.



మేళ్లచెరువు : నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ : శ్రీనివాసపురంలో..

గ్యాస్ ధరలు తగ్గించాలి

హుజూర్‌నగర్(చింతలపాలెం) : బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని గురువారం చింతలపాలెంలో సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వి.సైదులు, నాయకులు సుందరమౌళీశ్వరరెడ్డి, సలీం, నారాయణరెడ్డి, మదార్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ రిజర్వేషన్‌కు ఐక్యంగా పోరాడాలి

నేరేడుచర్ల : మహిళలు రాజకీయ రిజర్వేషన్ కోసం ఐక్యంగా పోరాడాలని సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ అన్నారు. మహిళా దినోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో సమాఖ్య జెండాను వారు ఆవిష్కరించి మాట్లాడారు. మహిళా రాజకీయ రిజర్వేషన్ల కోసం గత 30 ఏళ్లుగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నా పాలకులకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు దాటినా మహిళలు వివక్షకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరి, ఉమ, మార్తమ్మ, పద్మ, సైదమ్మ, కృష్ణకుమారి, లక్ష్మమ్మ, కమలమ్మ, రవళి, మానస, ఆశ, స్వాతి, పూజిత తదితరులున్నారు.

కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

చిలుకూరు : వ్యవసాయ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు విమర్శించారు. గురువారం చిలుకూరు మండలంలోని మాధవగూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు కావస్తున్నా నేటికీ పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వకపోవడంతో పేదోడి సొంతింటి కల, కలగానే మిగిలిపోయిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జే.నరసింహారావు, నారసాని వెంకటేశ్వర్లు, లింగయ్య, కిరణ్, గురవయ్య, నాగమణి, కోటేశ్వరరావు, ఈదయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.


దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గరిడేపల్లి : మండలంలోని ప్రజలు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని గరిడేపల్లి ఎస్‌ఐ కొండల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైన అనుమానితులు కనిపిస్తే వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి పొలాల వద్ద, ఒంటరిగా ఉన్న మహిళల మెడలో బంగారు ఆభరణాలను దొచుకెళ్తున్నారని తెలిపారు. ఎవరైన రాత్రి సమంలో మీ ఇళ్ల వద్దకు వచ్చి తలుపులు కొడితే ఒక్కసారిగా తలుపులు తీయవద్దని, వచ్చిన వారు ఎవరనేది తెలుసుకున్నాకే తలుపులు తీయాలన్నారు. విలువైన వస్తువులు, డబ్బులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుపై సంబరాలు

కోదాడఅర్బన్ : ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధించడాన్ని హర్షిస్తూ కోదాడలో గురువారం రాత్రి బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగా థియేటర్ సెంటర్‌లో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, పురుషోత్తం, యాదా రమేష్, రవికుమార్, వెంకటేశ్, వెంకటకృష్ణ, సురేష్, సతీష్, భాగ్యమ్మ, శంకర్‌రావు, కల్యాణ్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : నాగాలాండ్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీ సంపూర్ణ మెజార్టీతో గెలవడం పట్ల గురువారం హుజూర్‌నగర్‌లో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, ఎం.చంద్రారెడ్డి, కె.కోటిరెడ్డి, డి.యల్లయ్య, జి.సతీష్, వి.గోపినాథ్, డి.రామరాజు, ఎం.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, గోపి, శివ, గోపాల్, రవి, బాలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో బాణసంచా కాల్చుతున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : ఈశాన్య రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుబీ మోగించడాన్ని హర్షిస్తూ గురువారం నేరేడుచర్లలో బీజేపీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మకు శాంతి చేకురాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొణతం లచ్చిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రామ్మూర్తి, రమేష్, విజయ్‌రెడ్డి, ప్రవీణ్, వీరబాబు, సతీష్, పవన్, ఉపేందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి తదితరులున్నారు.

బీల్యానాయక్‌తండాలో..

మఠంపల్లి : ఈశాన్య రాష్ట్రాలలో బీజేపీ ఘన విజయం సాధించడాన్ని హర్షిస్తూ గురువారం మండలంలోని బీల్యానాయక్‌తండాలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా నాయకుడు బానోతు రంగానాయక్, నాయకులు చిక్‌బాబు, రమేష్‌నాయక్, వెంకటేష్, మోహన్ నాయక్, రంగా, మోతియా తదితరులున్నారు.

గరిడేపల్లి : త్రిపుర, మేఘాలయలో బీజేపీ విజయం సాధించడం పట్ల గురువారం గరిడేపల్లిలో బీజేపీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింగ్ అంజయ్య, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, యడవల్లి సాగర్‌రెడ్డి, మీరా, మట్టారెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కవిత, ఉపేందర్, పూర్ణచందర్, సత్య తదితరులున్నారు.